—: కన్యాశుల్క నాటకము :—

——(:o.)——

కళాభిమానులకు యువకులు హైద్రాబాదులోని బాలికల ఉన్నత పాఠశాల సహాయార్థము ౧౧ వ జూలై ౧౯౩౩ మంగళవారమునాటి రాత్రి గౌలీగూడెములో వివేకవర్ధని నాటకశాలయందు కన్యాశుల్క నాటకమును ప్రదర్శించెదరు. “ఏకక్రియా ద్వ్యర్థకరీ” యను న్యాయము ననుసరించి ప్రదర్శనమునకు విచ్చేసినచో కళాభిమానుల ప్రోత్సహించుటయేగాక బాలికల ఉన్నత పాఠశాలకు సహాయము చేసినవారగుదురు. టిక్కట్లు పాఠశాలయందును, సుల్తాను బజారులోని కక్కర్ అప్ప్యాన్స్ కంపెనీలోను దొరకును.

కార్యదర్శి
బాలికల ఉన్నత పాఠశాల

ది జనరల్ అస్యూరెన్స్

—: కన్యాశుల్క నాటకము :—

——(:o.)——

కళాభిమానులగు యువకులు హైదరాబాదులోని బాలికల ఉన్నతపాఠశాల సహాయార్థము ౧౧ వ జూలై ౧౯33 మంగళవారమునాటి రాత్రి గౌలీగూడెములో వివేకవర్ధని నాటకశాలయందు కన్యాశుల్క నాటకము ప్రదర్శించెదరు. "ఏకక్రియా ద్వ్యర్థకరీ" యను న్యాయము ననుసరించి ప్రదర్శనమునకు విచ్చేసినచో కళాభిమానుల ప్రోత్సహించుటయేగాక, బాలికల ఉన్నతపాఠశాలకు సహాయము చేసినవారగుదురు. టిక్కట్లు పాఠశాలయందును, సుల్తాను బజారులోని పక్కా అప్పయ్యాన్స్ కంపెనీలోను దొరకును.

కార్యదర్శి
బాలికల ఉన్నత పాఠశాల

ది జనరల్ అస్యూరెన్స్

కన్యాశుల్క నాటకము

[illegible]

[illegible]

కన్యాశుల్క నాటక విమర్శనము

(కె. లక్ష్మీబాయి)

ఉన్నత బాలికాపాఠశాల సహాయార్థము, ౧౯౩౩ సం॥ జూలై ౨౨ తేదిరాత్రి వివేకవర్ధని నాటకశాలలో కన్యాశుల్క నాటకము ప్రదర్శింపబడెను. నేను ఈ కన్యాశుల్క నాటకమును చదివియుండలేను. కాని ప్రదర్శనమున పరిశీలించినచో ఈ నాటకమును కన్యాశుల్క నాటకమనుట కన్నను గిరీశంగారి డాంబిక నాటకమనుట సమంజసముగా నుండును. ఏలయన కన్యాశుల్క నాటకమే యైనయెడల కన్య నుచితముగా బడయు నర్హతలేని వరుడు శుల్కము నిచ్చి కన్యను బడయుటకై ప్రయత్నములాచరించుట. వధువు యొక్క తల్లియో లేక తండ్రియో ధనలోభమువలన వరుని లోపములనెంచక నతడిచ్చు మొత్తమునకన్న నెక్కువకోరుట. ఇంకను కొన్ని మోసములవలన పిల్లనియుకరయే ధనమును కాజేయుట మొదలగుకథ, కథను దెలుపు పాత్రములు, ముఖ్యములుగా నుండవలయును. కాని ఈనాటకములో గిరీశంగారే ముఖ్యపాత్రధారిగా నున్నాడు. గిరీశం విద్యాధనములలో నానెంతయో గొప్పవాడుగా నున్నట్లు డాంబికము ప్రదర్శించి ఊరిలో వర్తకులను, చిత్రకారులను, వేశ్యను, పూటకూళ్లమ్మను మొదలగువారిని మోసపుచ్చి, ఆయూరిలో మానము దక్కించుకొనజాలక అమాయకుడను వెంకటేశమును [illegible] డిందుకొని. అతని ఇంటికిపోయి, తన్ను [illegible] [illegible]ము. లోటిము. [illegible]

[illegible]

వెంకాయమ్మగారు అగ్నిహోత్రావధానిగారు మొదలగు బ్రాహ్మణ పాత్రధారులు వేషభాషలతో పూర్ణముగా బ్రాహ్మణులవలెనే యుండుట చాల సమంజసముగా నున్నది. ఇదిగాక ఈ ప్రదర్శకులు కళాభిమానులు కేవలము దేశసేవాసక్తులునై రెండుమారులు నాటకమును ప్రదర్శించి బాలికా ఉన్నత పాఠశాలకు దానము చేయుట మిక్కిలి పొగడదగినది. ఈ దయామయులవలె అందరిటుల ప్రజాహిత సంస్థల పోషించిన దేశ మెంతయో అభివృద్ధి గాంచగలదు.

ఈ కళాభిమానుల స్త్రీ విద్యాభిమానమునకు బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థినులు కార్య నిర్వాహక వర్గము వారును మిక్కిలి కృతజ్ఞులు.

నాటకములో జరిగిన పొరపాటులు

(౧) భరద్వాజ వేషమునవున్న నటుడు [illegible] పెట్టె నచటినుండి తీయుట.

(౨) కరటకశాస్త్రి గుంటూరుశాస్త్రిగా మారినప్పుడు వేసికొనిన మీసము గడ్డము కరటకశాస్త్రి పాత్రగా వచ్చినపుడటులనే యుంచుకొని ఒకరిసాక్షులన తీసివేయుట.

— —

కన్యాశుల్క ప్రదర్శనం

"ఒకరు"

„కళాభిమానులు'' ప్రదర్శించిన „కన్యాశుల్క'' నాటకానికి వెళ్లాను. ఆదేమోగాని „కన్యాశుల్క'' నాటకమంటే నాకు బహుసరదా. ఆనాటకము చూచినప్పుడెల్లా చదవాలని బుద్ధేస్తుంది; నాటకమెవరు ప్రదర్శిస్తున్నా చూడాలని కుతూహలం. అయితే ఆనాటకము చదువుతూ వున్నప్పుడు మన మనుభవించే మజా, ప్రదర్శనంలో అంతకలుగక పోవడం సహజమే. ఆరెండింటికిన్ని తారతమ్యం చాలావుంటుందని నాభావం. తారతమ్య మేమిటి?—ప్రదర్శనలో నటకాగ్రేసరుల సొంతభావాలను బట్టో లేక సమాజంవారి అనుకూలార్థమై అర్థంలేకుండా నాటకమును మ్యుటిలేట్ (MutiLate) చేయడంవల్లనో, దానిలోని రసంపూర్తిగా మనం అనుభవించలేం. మొన్న నేజూచిన ప్రదర్శనంలో కళాభిమానులు చివరకు కన్యాశుల్కమునకు సంబంధించిన ముఖ్యమైన పెక్కుసీనులు తీసివేయడంబట్టి, నేను „కన్యాశుల్క'' నాటకాన్ని చూశానా లేక „గిరీశం'' నాటకాన్ని చూశానా అనే సందేహంవేసింది. అట్లా వదిలేశేప్పుడు బహుజాగ్రత్తగా వుండాలని, ప్లాట్ (Plot) కు మరియు కథకు సంబంధించిన సీనులను వదిలివేయకూడదని నాఅభిప్రాయం.

ఇహా కళాభిమానుల ప్రదర్శనంలో నాకు తోచిన నాలుగుముక్కలు ఎవరేమనుకున్నా అనేసా. కళాభిమానులకు కోపంవస్తే గొప్పపొరబాటు. కళాభిమానులని పేరుపెట్టుకొన్నందుకు లోపాలుంటే దిద్దుకోవడం వాళ్లవిధి. లేక నాఅభిప్రాయాల్లో పొరపాట్లుంటే తెలిపితే దిద్దుకొంటా.

శ్రీనివాస
హో అనిపిం
విష్ (Wi
కు తెలియా
దం. అక్క
మీదపడిగీ
(Scene)
ము్మ వదలి
తెనుగులో
గీతాలెందుకు
చేసుక్రింగా

పైన
తక మహాకవు
లేవనుకుంటూ
తా వృథా.
భిమానులు మ
వెళ్లి ప్రోత్సహి
హృక్రమపడి
యత్నపడంగా నే
మనుకవాలి,
శ్రీయుం తమ
దిశాను. వారిని
వ నేను పడిను

మొట్టమొదట గిరీశం క్యారక్టర్ (Character) ను విచారిస్తాం. గిరీశం పార్టు (Part) ధరించిన నటకుఁడు స్టేజ్ (Stage) మీదవచ్చి గబగబ పాఠము ఒప్పజెప్పేసినా మనం పొట్టలుబ్బేట్టు నవ్వాలసిందే. ఎందుకంటే కీర్తి శేషులైన అప్పారావుగారు గిరీశంగారి ప్రతిమాటలో జీవంపోశారు. ఆమాటలకు సరిపోయేట్టు నటకుఁడు ఏమాత్రమైనా యాక్షన్ (Actions) చూపించినా బహుమజాగా వుంటుంది. కళాభిమానుల ,,గిరీశం''గారు కొంతమట్టుకు ప్రయత్నించారుగాని వారి వాయిస్ (Voice) కొన్నిచోట్లలో సందర్భానుసారముగా లేకపోవడంవల్ల కొంతవరకు ప్రేక్షకులమాట అట్లావుంచి నాకుమాత్రం మొనాటనస్ (Monotonous) గావుండింది. వారుకొన్ని సాలిలాక్వీస్ (Soliloquies) స్టేజ్ మీద తొణుకు బెణుకులేకుండా ఒప్పజెప్పేశారుగాని వాటిలోని భావాలను వారు సరిగాచూప లేకపోయారు. మరియెట్లా చూపించారంటారేమో! ఆకాసపైనా తాను మరోవ్యక్తి కాదని, నిజముగా తానే గిరీశం అనితలచాలి. తనుపరితాను మాట్లాడేమాటలు గ్రంథకర్తవి కావని, తానే సందర్భానుసారముగా మాట్లాడుచున్నానని భావించాలి. ఫేస్ ఈజ్ ఇన్‌డెక్సు ఆఫ్ ది మైండ్ (Face is the index of the mind) అనిపెద్దలన్నారుగనుక అప్పుడు ఆభావాలు తమంత ఆవేముఖంలో తాండవమాడుతూ వుంటాయి. నటకులు యాక్షన్ [illegible] (Actions) ను గాను

యి. నటులు యాక్షన్స్ (Actions)ను గాను కాళ్లను చేతులను ఎక్కువగా వాడుతారేగాని ముఖంమీద ఆధారపడక పోవడంశోచనీయం. ఒక ఉదాహరణం ఇస్తాను. కళాభిమానుల అగ్నిహోత్రావధానులు కోపంతో మాట్లాడుతున్నా వారిముఖం చిఱునవ్వు అలంకరించి యుండేది. అటువంటప్పుడు మాటలను చేష్టలను ఎంతవిరుద్ధంగావుంటుందోమీరే వూహించండి గిరీశంగారు వెంకటేశానికి పాఠాలుచెప్పే మాదిరిగానే బుచ్చమ్మతో సంభాషిస్తే ఆయన క్యాంపేన్ (Campaign)ను సక్సెస్ (Success) ఏలాకలగడం! మన గిరీశం ఆసినిమాలో లాలనతోను మృదువుగాను మాట్లాడడమే మఱచిపోయాడు. ఇకవారి శిష్యుండో వెంకటేశం తనపాఠ్యనుకూడా గిరీశంగారికి పాఠాలుఒప్పచెప్పేశే అట్లే ఏకరుపెట్టి ఒప్పజెప్పేశాడు. నాపక్కనకూర్చొన్న ఒక పెద్దమనిషెవరో మధురవాణి కొన్నిసీనులలో యాక్టు (Act) చేస్తూవుంటే, ఓవర్ యాక్టింగ్, ఓవర్ యాక్టింగ్" (Over—Acting, Over—Acting) అన్నాడు. ఎందుకు చెప్పమా ఈలా అంటున్నాడని ఆలోచించా? దాని కారణంఏమిటంటె ఆమె యాక్షన్సు (Actions) స్వాభావికంగాలేవు. మరొకమాట, ఆమె వయ్యారములో నడచినప్పుడు నేత్రాలనుగూడా తమాషాగా వుపయోగించింటే బహు సరదాగా వుండేది. అదిగాక మధురవాణి నవ్వులో మాధుర్యంలేదు. కరకటశాస్త్రుల్లగారి శిష్యుండు పాత్రనుధరించిన

శ్రీనివాసన్ గారు జంకోళం హాస్యాభినివృత్తి బాగుండేక పో అనిపించింది. అచ్చెమ్మ ఎంత మాడెస్ట్ (Modest) విడో (widow) యైనా ఆ మొదటాట్లా దేదో ప్రేక్షకుకు తెలియాలా! మనసులో గొంతుకొంటే మాటల్లా తెలియదం. అన్నిటో శతావధానులకు, అష్టావధానులకు అమోఘం మాదమునిగీత లేమిటి? అహాజవ్యారావుగారితో చివరసీను (Scene) లేని ప్రేక్షకులను ఏడ్పించేటందుల అంతటితో సమ్మె వదలిపెట్టి లేచాలనిపించింది. కళాభిమానులకు ఒక మనవి. తెలుగులో నాటకం వేస్తూ మధ్య ఆ హిందూస్థాని మరాఠీ సంగీతాలెందుకు? గాత్రం లేక పోతే నాటకం రక్తి కట్టదనుకుంటే శుభ్రంగా తెలుగులో పాడేవాండ్ల నెందుకు తేకూడదు.

పైన నేను ఉబుసుపోక రాసిందంతా చదివిన మా పాఠక మహాశయులు పొరబడి కళాభిమానుల ప్రదర్శనం బాగా లేదనుకుంటారేమో? అట్లా మీరు సెలవిస్తే నేను వ్రాసిందంతా వృథా. ఈ పొరపాట్లన్ను (పొరపాట్లైతే) దిద్దుకొని కళాభిమానులు మరల కన్యాశుల్కం నాటకాన్ని వేస్తే మీరంతా వెళ్లి ప్రోత్సహించాలని నా కోరిక. గద్య నాటకమైనా బహుశ్రమపడి తయారుచేసి కళాభిమానులు మొత్తంమీద జయప్రదంగానే ప్రదర్శించారు. కొన్ని సీనులలో (scenes) మధురవాణి, రామప్పంతులు, గిరీశం పాత్రలు ధరించిన రావుత్రయం తమ కళా నైపుణ్యాలను చూపి ప్రేక్షకుల మెప్పు వడిశారు. వారలింకా దీనిలో కృషిచేసి ఆంధ్రనాటక రంగమున పేరు పడియగలరని ప్రార్థిస్తూ విరమిస్తాము.

కృష్ణలీల నాటకము

౨౧-౧-33 తారీఖున మురళీ కృష్ణ నాటకమండలి సంఘము వారు (శ్రీకృష్ణలీలయను నాటకమును ప్రదర్శించిరి. ఆనాటకమునందు కంసపాత్రను ధరించిన బంతారపల్లి అంజనేయులుగారును నారదపాత్రను ధరించిన బ్ర. శ్రీ బి. విశ్వేశ్వరరావుగారును వారివారిపాత్రలు అవేశధారయు వారలభినయించిన నటనాకౌశలమును ఆయాపాత్రలకెంతయు నొప్పియున్నది. మరియు యశోద పాత్రను ధరించినవారు నాటి గోపాలకృష్ణుని తల్లి యశోదాదేవి యీయమయేనా యనిపించినట్లుగాని నటనాకౌశలమును చూపించినది. తక్కినవారు వారివారికిం దగినరీతి నభినయించిరి. వీరి యభివృద్ధికి కారకులగు బ్ర శ్రీ కొప్పరపు సుబ్బారావు పంతులుగారి కెంతయు కృతజ్ఞులము.

ఇట్లు యం. పి. కోటేశ్వరరావు

పూర్వ పు

ము ముప్పిఫగను

ఉపాధ్యాయ

పు ఎన్నికలు ఇ

నియా. వైద్యశాల

లీ క్రిందివిధముగా

అధ్యక్షులు. కె

ఉపాధ్యక్షులు. అ

కార్యదర్శి. మనీ

సంయుక్త కార్యద

సక్కుబాయి ప్రదర్శనము

యల్. శంకరనారాయణరావుగారు యం. ఎ.

తొలిపలుకు

(౧) మొన్న నేదో మాటల సందర్భములో, ఒకస్నేహితుడు "నీవు సక్కుబాయి నాటకము చూచావా" యని ప్రశ్నించాడు. నేను లేదన్నాను. అయితే నీజన్మ నిరర్థకం అన్నంత విచారించాడు. నాటకంలోని విశేషమేమని నేనడిగాను. అది చెప్పతరము కాదన్నాడు. అందులోను చలపతిరావు వగైరా ఆడుతూఉంటే కని, విని, ఆనందించవలసినదే గాని, ఆసంగీతం, ఆహాస్యరసం, ఆ అభినయం, చెప్పనలవి కాదన్నాడు ఇంచుమించుగా ఆదే ధోరణిలో మఱికొందరు ఇదివరలో మాట్లాడగా విన్నాను. ఒక్కొక్కరీ నాటకాన్ని పదారుసార్లు చూచారట అయినా తనివితీరక ఇంకా చూడాలనే అభిలాష ఉండేదట. ఇదేమిటీ పిచ్చిఅంటే. ఒక్కసారి ఆప్రదర్శనం చూచిన తర్వాత నాకుకూడా అదే పిచ్చి పుడుతుందని నొక్కిచెప్పాడు. నామిత్రుడు. నిజమైన అభినయకళ, పాత్రపోషణ, ఉంటేనేగాని, కేవలము సీనులసింగారం—వేషాలుస్తాబు, పాటలహోయి వలన నాకు సంతుష్టి కలుగదని నేచెప్పాను. అవిమాత్రమేకాక వీనికి మించిన సుగుణాలింకెన్నో ఉన్నాయని. అందుచేత నే ఆనాటకం తప్పకుండా చూడాలని నాస్నేహితుడు బలవంత పెట్టాడు

ఋదగ్గఱ. వచ్చిన పెద్దమనుష్యుల కోపావేశమిట్టే [illegible] షం" అన్నాడు. నాయనవస్తు చిత్రమొక్కటున్నది. కాని అతని విమర్శ సత్యమై యుండడంవల్ల తలవంచుకొని. ఊరుకోవలసివచ్చింది. ప్రేక్షకుల సముపాయాల విషయంలో కంపెనీవారు చూపిన నిర్లక్ష్యంవల్ల, నాటకప్రారంభమయిన సుమారుగంట వఱకు రంగముమీది పాటగాని, మాటగాని వినబడలేక పలిగి పోయిన చంటిపిల్లల యేడ్పులు, ఏమీ కనబడక పొర్లుటచేసుం జూలాను అమ్మలక్కలమాటలు. చికాకుజెందినమగవారి ఉప్పు అస్సులతో నాటకం పాడయింది. తుదకు మధ్యాకటలో పది నిమిషాలవఱకు గందరగోళము వేచి, ఒక్కపెట్టున క్రిందితరగతి వారందఱు లేచి, కుర్చీలాక్రమించుచున్నారు గోలమాన్పడానికి ఒక్క పోలీసువాడుగాని, నాటకం అధికారిగాని లేకుండెను. అందఱను విసుగు గలిగింది. ఇక మీదటయినా కంపెనీ వారిట్టి విషయాలగూర్చి శ్రద్ధవహించి, మంచి థియేటరును బాడుగకు తీసికొని, ప్రేక్షకులకు తగినన్ని సముపాయాలు చేకూరుస్తారని నమ్ముచున్నాను.

నాటకము

ఇక నాటకం గురించి నాలుగుమాటలు చెప్పవలసి ఉంది. మొత్తంమీద దీని రచనావిధానమంత ఒప్పిదంగా లేదు. ఇది ముఖ్యముగా భర్తరాలగుపమ్మక్క బాయిచరిత్ర. కాని దీనితోపాటు [illegible] చేర్పబడియున్నవి. అవి ఎన్నో కసుఖములు! అధికార[illegible]గోరు [illegible] బాబాయి [illegible] నాటకములో [illegible]